
"ఈశ్వరయ్యా" గట్టిగా కేకవేస్తూ పట్టుచీ గరగరమనిపించు కుంటూ హాలులోంచి పెరటింటి వంట దికి వచ్చింది అనసూయ. ఈశ్వరయ్య అనబడే వ్యక్తి ముం బాగా పరకాయించి

# పి.వి.య. అచ్యుతశాస్త్రి

# ఇజ్జత్



చూస్తేకాని, ఆ వంట గదిలో వున్నట్లు కనిపించదు. శ్రావణమాసం. బాగా ముసురురోజులు కావటంతో గాలి ప్రసారం తిన్నగాలేక వంటగదిలోంచి పొగ పైకి పోవటంలేదు. పొయ్యిమీదుగా బాగా ఎత్తుగా పెద్ద కిటికీవుంది. బయట ముసురుగా వుండటం నించి పొగ కిటికీ బయటకు పోబోయి మళ్ళీ వంటగదిలోనే గింగిరాలు తిరుగుతూంది. ఈశ్వరయ్య బాగా బక్కచిక్కి వుంటాడు. వీపుమీద బొటన వేలంత లావున్న జంధ్యం పోగులు కాఫీపొడి రంగులో నులక తాడులా వుంటాయి. వెన్నుపూస ఎత్తుగా నించున్నట్లు కంఠంముడి మీంచి అంగవస్త్రం బిగించిన నడుంవరకూ దిగుతుంది. పిచ్చిక గూడులా అంటకత్తెర వేయించిన జుట్టు నలుపూ, తెలుపూ కలగలుపు వెంట్రుకలుతో వుంటుంది. గ్రద్దముక్కు పక్కగా చిన్న చిన్న పగడాల పూసల్లా చిన్న చిన్న ఎర్రటి కళ్ళు, ముక్కు ఎగబీలుస్తున్నాడు.

"ఏమిటమ్మా?" అన్నాడు. గొంతు బొంగురుగా వుంటుంది.

"ఇంకా అవలేదా?" అంది.

"ఇదిగో ఎంత? అరగంటలో ... సర్దేస్తాను" అన్నాడు.

ఇంకో అతను పొయ్యి ముందు ని... న్నాడు. భాండీలో నూనె సల సలా మ... తూంది. అతను చిన్నగుడ్డ మూటపట్టు... భాండీలోకి చక్రాలు చక్రాలుగా ఆ ... మూటను నొక్కుతున్నాడు. తెల్లగా ... తేలిన ఆ జాంగ్రీలని, ఆరంజి రంగు ... వున్న స్టీల్ బేసిన్‌లో, చిల్లుల గరిటలో ... నూనె పోయేలా వడేసి, వడేస్తూ ఒక్క... అట్లకాడ చివరతో ఆ జాంగ్రీలని పాకం... ముంచుతున్నాడు. జాంగ్రీలు వండుత... అతనికి ఇరవయి సంవత్సరాలుంటా... ఈశ్వరయ్యకి దూరపు బంధువు ఆ అబ్బా... పొగచూరిపోయిన ముఖంతో ఎండిన ... క్కాడలా వుంటాడు. ఆ అబ్బాయి నడు... గళ్ళతువ్వాలు చుట్టుకున్నాడు.

"అదుగో! కేశవ వచ్చేడే! అయి... ఇంకేం! నిమిషంలో చేసేస్తాడు పనులన్నీ" అంది అనసూయ సంబరంగా. ఈశ్వరయ్య పగడాల కళ్ళు ఎర్రరాళ్ళలా ధగ ధ... లాడేయి.

"నా తర్ఫీదు అంటే ఏమిటనుకున్నారు" అన్నాడు కొంచెం గర్వంగా.

"నేను ఇంక అంగట్లోకి వెళ్ళిపోతాను. వండెయ్యటం అయినాక ముందు గదిలో తెచ్చెయ్యండి. నాలుగు కావస్తోంది. ఇం... అందరూ రావటం మొదలుపెడ్తారు. ఒక్కొక్కరుగా పలకరించాలి" అంది అనసూయ.

"మీరు బయట పనులు చూసుకోండి" అన్నాడు ఈశ్వరయ్య. అనసూయ బయట హాలులోకి వచ్చింది.


అనసూయ కూతురు జీవని. సెకండ్ ఫస్ట్ క్లాసులో పాసయింది. అంతకు ముందు రెణ్నెల్ల క్రితం జీవని పెద్దమనిషి అయింది. రాజగోపాలం మూఢాచారపరాయణుడుకాడు. పెద్ద వుద్యోగంలో వున్నాడు. దానికి తగ్గట్టుగా అనసూయ కూడా బాగా చదువుకొంది. అంచేత పేరంటం అంటూ ఆర్భాటం ఏమీ చేయలేదు. రాజగోపాలం తల్లిదండ్రులు, అనసూయ తల్లిదండ్రులూ నక్షత్రం మంచిది కాదని, అన్న శాంతి చేయాలనీ ఎంతగానో నచ్చచెప్పారు. కాని రాజగోపాలం దంపతులు వినలేదు. జీవని పరీక్ష ప్యాసు కావటం రాజగోపాలంకు ప్రమోషన్‌తో ట్రాన్స్‌ఫర్ కావటంతో తెలుసున్న వాళ్లందరికీ పార్టీ ఇస్తామని చెప్పారు. ఆ హడావిడికే ఈశ్వరయ్యని పిలిపించారు. ఈశ్వరయ్య ఆ వూళ్ళో అందరికీ మంచినీళ్ళు తెచ్చి పోస్తూ వుంటాడు. ఇళ్లల్లో ఏమయినా అవసరం వస్తే వంట కూడా చేస్తాడు. ఈశ్వరయ్యకి చిన్నప్పుడే భార్యపోయింది. మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. ఎక్కడెక్కడో సంబంధాల చరిత్రలు తిరగవేయగా తిరగవేయగా కేశవ తనకి అన్నకొడుకని తేలాడు. తల్లి తండ్రి లేక సరయిన పోషణలేక ఇల్లిల్లూ పట్టుకు తిరిగే కేశవని తనతో తీసుకు వచ్చేడు. ఆ వూళ్ళో కొంచెం మడీ ఆచారము పట్టుకు వ్రేలాడే వెలనాటి కుటుంబాలు కొన్ని వున్నాయి. ఇళ్ళల్లో బావులు వున్నా ఆ నీళ్ళు కొంచెం చవకలుగా చప్పగా వుంటాయి. వూరికి ఫర్లాంగు దూరంలో వూరిని అర్ధచంద్రాకారంగా చుట్టుతూ గోదావరి కాలువ వుంది. వాళ్ళు కావిడి బిందెలనీళ్ళకు నెలకు రెండు రూపాయలు చొప్పున ఇస్తూ ఈశ్వరయ్య చేత వాళ్ళ వాళ్ళ వాడుకనిబట్టి కావిడి, రెండు కావిళ్ళు నీళ్ళు పోయించుకుంటారు. అదే ఈశ్వరయ్యకు ముఖ్యమయిన రాబడి. అది కాకుండా ఎవరిళ్ళల్లో శుభకార్యాలయినా, ఆబ్దీకాలయినా, ఈశ్వరయ్య హాజరు కావల్సిందే. జవసత్వాలుడిగిపోతున్నాయి ఈశ్వరయ్యకు. కేశవకింత ఉపాధి కల్పించినట్టూ వుంటుంది. తనకింత రెక్కకు సాయితాగా వుంటాడు. అని తీసుకు వచ్చి తనతో తిప్పుకుంటున్నాడు.

"ఇవ్వాళ సినిమాకు వెళ్ళాలి" అన్నాడు కేశవ. అతనికి సినిమాల పిచ్చి. ఈశ్వరయ్యతో పని పంచుకుంటాడు. అతను ఏమిస్తే అదే పుచ్చుకుంటాడు. పనికి వచ్చిన చోట భోజనం ఎల్లానూ పెడతారు కనుక తిండి సమస్య వుండదు. ఈశ్వరయ్య ఇచ్చిన డబ్బులతో ఖరీదయిన పౌడర్లు, సెంట్లు, సిగరెట్లూ కొని పెట్టె నింపుకుంటాడు. రెండు జతల బెల్‌బాటమ్ పాంట్లూ.... టెరిన్ బుష్ షర్ట్స్ వున్నాయి. అవి అన్ని వంటలు వండినప్పుడు వచ్చే పదీ పరకా దాచుకుని కొనుక్కున్నవే! సాయంత్రం అయిదు దాటిందంటే కేశవ ఇక ఎక్కడా ఆగడు. అద్దె సైకిలు వేసుకుని, గోదావరి కాలువకు పోయి శుభ్రంగా స్నానంచేసి, ఇస్త్రీ గుడ్డలు వేసుకుని దర్జా ఒలకబోస్తూ, సినిమాహాళ్ళ ముందు బీటు వేస్తాడు. దళసరి కళ్ళద్దాలు వేసుకుని వత్తుగా "లోమా" పూసుకుని, నున్నగా ఎత్తుగా దువ్విన క్రాపింగుతో వున్న కేశవని కళ్ళల్లో జీరాడుతున్న కత్తెరజుట్టుతో మురికి వోడుతున్న గళ్ళ తువ్వాలుతో పొయ్యి ముందు వున్న కేశవని యెవ్వరూ పోల్చుకోలేరు.


"వెళ్ళితే వెళ్ళు. కాని ఈ జాంగ్రీల పని తెమిలేట్టు లేదు. నీ అంత నైస్‌గా నేను చుట్టలు చుట్టలేను. ఆ పని పూర్తిచెయ్యి" అన్నాడు ఈశ్వరయ్య.

"మనకి రోజుకి పదిహేను అని ఒప్పందము చేసుకున్నారు. వారానికి సరిపడ స్వీట్స్ అన్ని చేయిస్తున్నారు. నీది పూర్వపు బేరం.

దీపావళి స్పెషల్ ట్యూబ్‌లైట్



## దీపావళి స్పెషల్ ట్యూట్ లైట్



ఇల్లా ఒప్పుకున్నామంటే మన ఒళ్ళు హ నం అయిపోతుంది. ఒక్కోరకం స్వీట్స్‌కి ంత అని ఒప్పుకోవాలి. రోజు కూలీ బాగు ను'' అన్నాడు కేశవ.

''ఏదో తెలుసున్నవాళ్లు. అంత చ్చి తంగా బేరాలు ఎలా చేయగలం?'' అ డు ఈశ్వరయ్య.

''ఏదన్నా హోటల్‌లో చేరితే బాగుం ను. ఒక జీతం అంటూ ఏర్పాటువుంటుంది.

''బ్రాహ్మణ జన్మ ఎత్తి సర్వ గా పోతావా? ఏవో నాలుగు మంత్రాలు చ సు నేర్చుకోరా అంటె యెప్పుడూ వూ దు బలాదూర్లు తిరుగుతావు. శ్రావణం, కా కం, మాఘం వచ్చేయంటే బోలెడంతమంది త్య న్నారాయణ వ్రతాలు చేయించుకుంటార ఆ మూల ఒకరు ఈ కొసన ఒకరు వుం రు. అందరిళ్లకు తిరుగలేక నా ప్రాణం స కు వస్తుంది. విశ్వనాధఘెయిన్లుగారు ము యి పోయారు. కళ్ళు కనపడవట. ఎ వ న్నా బ్రాహ్మణ కుర్రాణ్ని చేరదీయరా అబ్బ నా కాతాలుకూడా చూసుకుంటాడు అంటున డు. కౌపీన సంరక్షణార్థం 'అయం పటా పః' నువ్వుకాక ఇంకో కుర్రాడ్ని ఎలా కు వచ్చి, పోషించుతాను?'' అన్నాడు శ్వ రయ్య.

''ఆ! ఈ రోజుల్లో అంత మంత్ర త్రా లతో పూజలు వ్రతాలు ఎవరు చేస్తు న్నరు బాబాయి! అంతగా కావాలంటె రేడి లో వచ్చే భక్తిరంజని కార్యక్రమాలు టేప్ చేసు కొని పూజలు చేసేస్తున్నారు. పిద్దయ్య స్త గారి భార్య, వరలక్ష్మి వ్రతవిధానం అంతా 'టేప్' చేసేసుకుని అది పక్కన పెట్టుకుని పూజచేసేసుకుంటుంది. బాపనయ్యలకు బియ్యం పళ్లు కూరగాయలు తడవ తడవకూ సంభావనలూ ఇవ్వటంకంటె పాతికరూపా యల 'కేసెట్'తో జన్మంతా పూజలు చేసుకో వచ్చు కదా! అదే లాభం కదా! వాళ్లకి!''

''అయినా మనవాళ్ల కుర్రాళ్లకి నామర్దా యెక్కువ అయిపోయింది. శ్రోత్రియం అంటె చిన్నచూపు. సోడా లమ్ముకుందు కయినా సిద్ధపడతారు కాని నమరేచమకాలంటె ఇల్లు పట్టరు.''

''బాబాయి! బ్రాహ్మణీకంలో జీవించ టానికి హామీ యేమీలేదు. జంధ్యం ఒదులు కుంటె, కూడు దొరికించుకోవటం కోసం కోటి మార్గాలు కనబడుతాయి. మా ఆచారి గాడు అంటూ వుంటాడు. వాడి తాత వొక విష్ణ్వాలయంలో అర్చకుడుగావుండి నలుగురు అబ్బాయిలకు చదువు చెప్పించాడు. ఆరు గురు అమ్మాయిలకు సునాయాసంగా వివా హాలు చేసేడు. మా నాన్నగారు మా నలు గురు అన్నదమ్ములకు గ్రాడ్యుయేషన్ దాకా చదువు మహా భారంగా చెప్పించారు. ఒక్క గానొక్క చెల్లికి పెళ్ళి చేయటం బ్రహ్మ ప్రళయం అయిపోతోంది. మాకు ఉద్యోగాలు దొరకటం మా చెల్లెకు పెళ్ళిచేయటం. ఇవి రెండూ జరుగుతాయా అని మా నాన్నగారు దిగులు పడుతున్నారు. రిటయిరయ్యే రోజులు దగ్గరికి వచ్చేస్తున్నాయి అని'' అన్నాడు కేశవ.

''అవును మరి! పూర్వం ఆచార్యులు అందరూ హాయిగా దేవాలయాలను అంటి పెట్టుకొని, ఆ దేముని ధ్యానించుకుంటూ, పుణ్యం పురుషార్థంకూడా సాధించుకునేవారు. స్థానాచార్యులు, అర్చకస్వాములు, తళిహ స్వాములు అంటూ వారి నిత్యనైమిత్తిక కర్మలకు ఏ మాత్రం తడుములాడుకో కుండా, దేవాలయం నిబంధనలుండేవి. ఒకొక్క దివ్యస్థలమయిన దేవాలయానికి దాతలు నిత్యపూజాదికాలకు లోటు లేకుండా ఇచ్చిన పంట పొలాలు, పండ్లతోటలూ, పూలవనాలూ వుండేవి. ఒకొక్క దేవాల యాన్ని ఆశ్రయించుకుని సన్నాయి వాయిద్య గాళ్లూ, నర్తకీమణులు, తోటమాలులు మొద లగు పరివారం పాతిక ముప్పయ్ కుటుంబాలు బ్రతికేవి. ఆధ్యాత్మిక తత్వం తక్కువయి పోయి భోగలాలసత యెక్కువయినకొద్దీ మనుష్యులలో తృప్తి చచ్చిపోయి స్వార్థం బలంగా జీవం పుంజుకొంది. అందువల్లే ఈ అనాచారాలూ బీదరికం యెక్కువయింది. కష్టపడటంలోనిగౌరవం మనుష్యులకు అక్క ర్లేదు. దొంగతనం చేసి, లంచాలుపట్టీ, సూటూబూటూ వేసుకునే మనుష్యులకు వంగి వంగి సలాములు పెడుతున్నారు. గొర్రెల మంద జనం'' అన్నాడు ఈశ్వరయ్య.


''అందుకనే బాబాయ్, నలుగురితో నారా యణా అంటుండాలి. ఉద్యోగం లేదుకదాని బి. ఏ. ప్యాసయిన 'ఆచారి' గుండు కొట్టించు కొని గోష్పాదంలా పిలక పెట్టుకుని పళ్లెంలో శఠగోపం పెట్టుకుని డబ్బులు దండుకో గలడా! చెప్పు!''

''ఎందుకు చేయకూడదు? ఎవరి జీవన విధానం వారిది. బి. ఏ. పాసయినానని. పాంట్లు జీరాడేసుకుంటూ ఖాళీగా, రోడ్లుసర్వే చేయటంకంటె, వయసువచ్చినా, తలి తండ్రుల కష్టార్జితాన్ని, ఖర్చుచేస్తూ కూర్చో వటం కంటె స్వతంత్రంగా ఏ కొంచెం సంపాదించినా సంపాదించటమే. ఎవరి వృత్తిధర్మం వాళ్ళు చేయకుండా అందరూ కుర్చీల కంటుకుపోయే గుమాస్తావుద్యోగాలకు, వ్యర్థమయిన చదువులకు ఎగబడుటమూలం గానే ఇంత మంది నిరుద్యోగులు తయా రయ్యారు.''

''బాబాయ్! నువ్వెంత వరకూ చదువు కున్నావ్?'' అన్నాడు కేశవ.

''నేను చదువుకోవడమా! మా నాన్న పౌరోహిత్యం చేసేవాడు. నాకు అయిదో ఏ

## దీపావళి స్పెషల్ ట్యూబ్ లైట్




రావటంతోటే గుండు కొట్టించి వడుగు చేసి తనకూడా తిప్పుకునేవాడు. మా నాన్న పోయినాక విశ్వనాథభైన్లుగారు నాకు ఇంత ఆధరవు చూపించారు. ఆయన వెనకాతల వెళ్ళేవాడని-ఆయనే ఈ నీళ్ళకొతాలు చూపించారు" అన్నాడు.

"బాబాయి నీ జీవితకాలం అంతా అయిన వాళ్ళ ఇళ్ళల్లోనూ కలిగున్న ఇళ్ళల్లోనూ, సాయితాగా వుంటూనే గడిపేసావు! ఇప్పుడు పెద్దవాడివయ్యావు. ఎప్పుడయినా గతజీవితం కలబోసుకుంటే ఇంకొంచెం శ్రమపడితే యింతకన్నా చక్కగా జీవితాన్ని మలుచుకుందుమేమో అని అన్పించదా? ఎప్పుడయినా?"

"ఎందుకనిపించదు? అయినా గతించిన గతాన్ని యెంత త్రవ్వితే ఏం లాభం? బండరాయిని పగులకొట్టే నీరు వస్తుందా?"

"అందుకనే బాబాయి! నీలాంటి పెద్దవాళ్ళ మాటల్ని పిల్లవాళ్లు-చాదస్తం మాటలని కొట్టి పారవేస్తూవుంటారు. నీవు జీవితం అంతా నీళ్ళకావిళ్ళ మోతలతో వ్రతాలతో పూజలతో వంటలతో గడిపేసావు. అది అంత అనుభవపూర్వకమయిన జీవితం కాధని నీకే అన్పించుతూవుంటుంది తల్చుకుంటూంటే! కాని నన్ను మళ్ళీ ఆ చైతన్య రహితమయిన నిశ్చల జీవితంకే అంకితమవుటలో ఒక సాంప్రదాయికత వుందంటావు. మనిషిని ముందుకు నడిపించలేని సాంప్రదాయం యెందుకు! చైతన్య దీపం కాంతి భరించలేని గుడ్డివాళ్ళే సాంప్రదాయపు గంగళి కప్పుకుంటారు. తెలుసునా బాబాయి!" అన్నాడు కేశవ. ఈశ్వరయ్య కేశవ మాటలకు ఆశ్చర్యపోయేడు.

నిజమే. తాను బతికిన బతుకు అంత సౌఖ్యవంతంగా లేదు. ఆషాఢం. భాద్రపదం. రెండూ శూన్యమాసాలు. నీళ్ళకావిళ్లు జేరవేయటం, వానరోజులు అవటంతో అస్తమానూ తడిసిపోవటంతో తనకి దగ్గూ జలుబూ చేయటం. పైన ఏమన్నా నాలుగు రాళ్లు వస్తాయేమో అంటే శూన్యమాసాలు కావటంతో ఏమీ వ్రతాలుండవు. జబ్బుచేసి నాలుగురోజులు మంచానపడితే, చేతిలో పైసా ఆడదు. శ్రోత్రియం మనిషిని బతకటానికి హామీ యియ్యలేకపోతే ఇంక శ్రోత్రియం పాటించట మెందుకు? నిజానికి సాటికులాల వాళ్ళకంటె ఇతర కులాల వాళ్లే వంటలకు వెళ్ళినప్పుడు, "పంతులుగారు పంతులుగారు" అంటూ గౌరవం చూపెట్టుతారు కేశవను. నాలుగేళ్ళయి తను సాకుతున్నాడు. ఎంతకీ తన కొతాలు నిలబెట్టటానికే వానిని తయారుచేయాలనుకుంటున్నాడు తప్ప, వాడి యువజీతం ఆరని వేడితో ఆగని వాడితో ఉద్రూతలూగుతూ వుంటుందని తనకి అజ రాలేదు. వాడి జీవితం కూడా, నీళ్ళకావిళ్ళ మోతలతో, వంటలతో అనిశ్చితమైన ఆదాయంతోగడపవలసిరావటం ఎందుకు బోలెడు జీవితం ముందువుంది. నలభయ్ఏళ్ళ నాడు లేని అవకాశాలు యిప్పుడు వున్నాయి. అందిపుచ్చుకుని, ఆచరణలో పెట్టాలి. దానికి లక్ష్యశుద్ధి ఏకాగ్రత వుండాలి.

"కేశవా! పోనీ నువ్వు చదువుకుంటావా! చెప్పు. నీవు చదువుకోవాలని వుంటే ఏదయినా ప్రయివేటు స్కూలులో చేరి చదువుకుందువు గాని."

కేశవ నవ్వాడు.

"నాకిప్పుడు చదువంటుతుందా బాబాయి! అదేంలేదు నువ్వు వప్పుకుంటె యింతకన్న పెద్దబస్తీకిపోయిమిఠాయికొట్టు పెట్టుకుందాం. నెల ముప్పయిరోజులూ కావిడేసుకుని నీళ్లు మోస్తేకదా రెండు రూపాయలు యిస్తారు. ఎన్నాళ్ళు ఓపిక వుంటుంది? నీవనల్లా కొట్లో కూచుని అమ్మిపెట్టటమే! వంటపని బజారు పనీ నేను చూసుకుంటాను" అన్నాడు కేశవ.

"ఉన్నవూరు. అలవాటున్న వూరు వదిలి యెల్లా వెళ్తాంరా? ఆ కొట్టేదో ఇక్కన్నే పెట్టుకోకూడదూ?" అన్నాడు ఈశ్వరయ్య.

"అలవాటు అయిన వూరు అయితే అందరూ తెలుసున్నవాళ్ళే. తెలుసున్న వాళ్ళ వద్ద మనం ఖచ్చితంగా డబ్బులు తీసుకోలేము. ఖచ్చితంగా డబ్బులు తీసుకోకపోతే మన వ్యాపారం నష్టపడిపోతుంది. కావల్సివస్తే యెప్పుడన్నా నెలకీ రెండు నెలలకీ వచ్చి చూసిపోదువు కాని. మనకి యిక్కడ అంత మనకోసం బెంగపెట్టుకునే వాళ్లు ఎవరున్నారు?"అన్నాడు కేశవ. పట్టుచీర గరగరలాడింది. గబగబ యెవరెవరికో యేవేవో పురమాయిస్తూ అనసూయమ్మ మళ్ళీ వచ్చింది.

"ఏం కేశవా! అంతా వచ్చేస్తున్నారు. అయిందా లేదా!"

"ఎంతండీ నాలుగు నిమిషాలు. బాబాయి వండిన మట్టుకు నువ్వు పట్టుకువెళ్లు" అన్నాడు. ఈశ్వరయ్య వండిన వంటకాలన్ని బయటగదిలోకి జేరవేసాడు. ఫంక్షన్ అంతా పూర్తి అయినంతవరకూ ఈశ్వరయ్య అన్ని అందించుతూనే వున్నాడు. కేశవ వండటం పూర్తి కాగానే ఈశ్వరయ్యతో చెప్పి వెళ్ళిపోయాడు. వచ్చిన అతిథులందరూ వెళ్ళిపోయేరు. జీవని ఫ్రెండ్సుతో సినిమాకి కాబోలు వెళ్ళిపోయింది. ఈశ్వరయ్య వంటిల్లు అంతా సర్ది శుభ్రంగా కడిగి ఇవతలకు వచ్చేడు. అనసూయమ్మ హాలులో ఏవేవో సర్దుకుంటోంది.

"ఇంటికి వెళతాను అమ్మా" అన్నాడు.

"పదకొండు దాటుతోంది. ఇంత రాత్రివేళ వెళ్ళకపోతే యేం ఈశ్వరయ్యా! యెక్కడోన్నో అక్కడ కాస్సేపు జారబడు. తెల్లవారి నాలుగు కావిళ్లు నీళ్లుపోసి వెళుదువు

కాని" అంది అనసూయ.

ఈశ్వరయ్యకు నడుం జవజ లాడి పోతోంది. వళ్ళంతా గాడిపొయ్యి ముందు నించుంటె వున్నట్లు కుతకుతలాడి తోంది. గోనెపట్టా పరచుకుని వరండాలో కుంటె తెల్లవారి యిక లేవలేడు. అంచేత దేహం వదలి పెట్టాడు.

"తెల్లవారి ఇకరాలేను అమ్మా. లపరం వచ్చేట్టుగావుంది. కేశవని పంపుతాన ఇంటికే పోతాను" అన్నాడు.

"వల్లే, మరి నీ యిష్టం" అం గా పది హేను రూపాయలు తెచ్చి యిచ్చిం మేకుకి తగిలించుకొన్న కంటిమెడ సైను కొక్కా తీసి వేసుకున్నాడు. బయటకువచ్చి రోడ్డుకు యెదరకు చూశాడు. మునిసిల్ దీ బు వెల గవా మావా అన్నట్లు మినుకు మినుకు మంటున్నాయి. నాలుగురోడ్ల క దలివద్ద రెండు కిళ్ళీకొట్లు ఒక "టీ బంకు" న్నాయి. అక్కడిదాగా వెళ్ళేసరికి ఈశ్వరయ కు కాళ్లు తేలిపోసాగాయి. తూలుతూ వస్తోన ఈశ్వ రయ్యకు యెదురుగావచ్చి రెక్క పు చ్చు కున్నాడు జాకబ్.

"ఏం పంతులుగారూ! వంట్లో బా లేదా" టీ బంకులో పనిచేస్తున్నాడు జాక . టీ బంకు వద్దవున్న బెంచీమీద కూలబడ కు.

"ఒక టీ చెయ్యనా పంతులు రూ!" అన్నారు బంకు యజమాని పున్నయ .

"వద్దు" అన్నట్లు చేయివూపాడ కిళ్ళి అవ్వల్నాయుడు ఒక సోడా కొట్టితె ,

"పుచ్చుకోండి పంతులుగారూ. దిమ్మ వుంటే వదలిపోద్ది" అన్నాడు. సోడ పుచ్చు కున్నాక కళ్లముందు పంచరంగులు చక్రాల తిరగటం మానేశాయి. ప్రాణం క టపడి నట్లువుంది.

"ఇంటిదాకా సాయంరా జాకబూ ఒక్క డివే నడవలేనేమో!" అన్నాడు ఈశ్ రయ్య. అక్కడికి రెండుఫర్లాంగుల దూరమ టుంది ఈశ్వరయ్య వుండే ఇల్లు. ఒక బ్రాహ్మణుల ఇంట్లో పడిపోతోన్న వసారాకు తడి బ కట్టి వుంటున్నాడు. ఈశ్వరయ్యను జా బ నడి పించుకువచ్చేడు ఇంటిదాకా. తడికల సారా తలుపు తెరిచి లోపలున్న నవ్వారు ంచం మీద తుండు దులిపివేసి పడుకో డు. వసారా అవటంవించి స్ట్రీట్‌లైటు కాంతి కొంచెంగా మంచంమీంచి నేలకు జ బవారు తోంది. కిటికీలో చిన్న మట్టికుండ ల్వర్ గ్లాసు వున్నాయి. ఆపసోపాలు ప తున్న


ఖాతాదారులకూ

శ్రేయోభిలాషులకూ

దీపావళి శుభాకాంక్షలతో....

# శ్రీ గుండా బ్రదర్స్

గుండు, లవ్‌లీ, లిల్లీ బిస్కెట్లు, ఎ.1. మినీ గ్లూకోజ్

తయారీదార్లు

ఫ్యాక్టరీ

4-D/2 డెవలప్డ్ ప్లాట్

ఇండస్ట్రియల్ ఎస్టేట్

అంబత్తూరు

మద్రాసు - 600 058

ఫోన్: 63-2646


ఆఫీస్

151, అన్నాపిళ్లై స్ట్రీట్

మద్రాసు - 600 001

ఫోన్: 34294

## దీపావళి స్పెషల్ ట్యూబ్‌లైట్



ఈశ్వరయ్యను ఆమట్టున వదలిపో బుద్ధి కాలేదు జాకబ్‌కు. "దాహంగా వుందా పంతులుగారూ! అబ్బాయి ఇంకా రావటాని కెంత టయాం అవుద్దో!" అన్నాడు జాకబ్.

"ఏమో వాడిష్టం వచ్చినప్పుడు వస్తాడు. వచ్చినా ఇచ్చట నడుం వాల్చడానికి జాగా ఏదీ! అదీ వానలేకపోతే కాస్త పొడిగా వుంటుంది! ధారుగా వానవస్తే ఇదంత చిత్తడి చిత్తడి అయిపోతుంది" అన్నాడు ఈశ్వరయ్య. జాకబ్ కుండలో నీళ్ళు ముంచి యిచ్చాడు. రెండుగ్లాసుల నీళ్ళుతాగి పడుకుంటూ,

"తడికదగ్గరగా లాగి నువ్వెళ్ళు నాయనా" అన్నాడు ఈశ్వరయ్య. తెల్లవారే సరికి ఈశ్వరయ్యకు కొంచెం భారం దిగినట్లు అన్పించింది. నెలాఖరురోజులు. ఈ వారంరోజులూ యెలాగో ఒకలాగు నీళ్ళకావిళ్ళు మోసేస్తే ఫస్టుకి నలభయిరూపాయలు వస్తాయి. అవీ నిన్నటి పదిహేనూపెట్టి బస్తీమకాం మొదలు పెట్టాలి అనుకున్నాడు ఈశ్వరయ్య. ఏడు గంటలు కావస్తోంటే యీలపాట పాడుకుంటూ వచ్చాడు కేశవ.

"ఇంత జాముదాకా ఎక్కడుండిపోయేవు? రాత్రి నాకు ఇంటికి వచ్చేసరికి ఉష్ణం వచ్చేసింది. వాడిక వాళ్ళకి నీళ్ళు పొయ్యాలి. వెళ్లనా వద్దా అని ఆలోచిస్తున్నాను"అన్నాడు ఈశ్వరయ్య.

"నేను వెళతాలే బాబాయ్" అన్నాడు పాంటు, షర్టువిప్పి మేకుకి తగిలించుకొని, గళ్ళతుండుగుడ్డ నడుంకు చుట్టుకున్నాడు. వ టి రంగుకు కలిసిపోయిన జంధ్యం ఒంటి పై సకూడా వుంది అతనికి.

"మొదటి తారీకు వారం రోజులుంది. ఈ వ ం, నీళ్ళు వాడుకవాళ్ళకు మోసేస్తే ఫస్టుకి న భయ రూపాయలు వొస్తాయి. నువ్వు ఈ లోగా బస్తీకివెళ్ళి మనకొక జాగాచూడు. న వ్వన్నట్లే మిఠాయికొట్టో, 'టీ' బంకో పెట్టు కు దాం" అన్నాడు ఈశ్వరయ్య. జవ స వ్వలు ఉడిగిపోతున్నాయి. ఎంతకీ ప్రభుత్వం వె కబడిన వర్గం వెనుకబడిన జాతి అంటూ వా ికి అన్నిరకాల సౌకర్యాలు సమకూర్చాలి అ తహతహపడుతోంది. అగ్రవర్ణంలో పు వేదాలు ఉపనిషత్తులూ నేర్చుకుని జప త లూ, వ్రతాలూ ఆచరించే వారిలోకూడా చా మంది రెక్కాడితేకాని డొక్కాలు నిండని ప తిలో వున్నారు. జాతి, కులం, మత విచక్ష లేకుండా, బీదరికాన్ని, దరిద్రాన్ని తొలగి చేసే ప్రయత్నం జరగాలి. దరిద్రానికి స ర్ణులు, అవర్ణులూ అన్న జాతిభేదంలేదు. స మానవ సమానత్వం, అన్నమాట ఒక దర దేవతే పాటించుతుందేమో? కంఠంలో వూ రి వున్నన్ని రోజులూ, ఈశ్వరయ్య శ్రో త్రియాన్ని పట్టుకు వేళ్ళాడేడు. సాటి కు ల్లో ఇబ్బడిముబ్బడిగా ధనధాన్యాదులతో తు తూగేవాళ్ళు బోలెడంతమంది వున్నా, మా ాలు శ్రామికునకు గిట్టే కూలిడబ్బులే, ఈశ్వ రయ్యకూ గిట్టుబాటు అయ్యేవి. భార్య లేక ోవటంతో ఈశ్వరయ్య పొట్టకు ఆకలి వ అన్నం తినటం, సంవత్సరానికి రెండో ము ో నేతపంచెలు, తువ్వాళ్లు, పొట్టిచేతుల జుబ్బాలు కొనుక్కోవటంతో జీవితం వెళ్ళ మార్చుకున్నాడు. సూర్యుడితో సమంగా లేవటం, కావడిబద్ద భుజానికి ఎత్తుకోవటం, అడపాదడపా నీళ్ళవాడుకల వాళ్ల యిచ్చే, అరగ్లాసు, పావుగ్లాసు కాఫీతో, గొంతు తడుపుకోవటం. ఇప్పుడు, గతం తప్పుకొంటే ఏముంది? స్మరించుకుందుకు. ఒక్క సంతోషపు అనుభవం, కొంచెమన్నా వుంటేగా! కేశవ నిర్ణయం సరి అయినది. ఇంతకంటే వైవిధ్యంవున్న జీవితం కావాలని కోరుకుంటున్నాడు. వారంరోజులూ ఓపిక వుండీ లేక అల్లాగే గడిపేసాడు. ఈలోగా రెండు మూడు సార్లు కేశవ బస్తీకి వెళ్ళివొచ్చేడు. ఒకసారి జాగా చూసేననీ, ఇంకోసారి చిన్న తాటాకు పాక లేవదీసేననీ చెప్పేడు. మొదటి తారీకు నాడు అందరిళ్ళకూ వెళ్ళి జీతండబ్బులు పోగుచేసుకుని తెచ్చాడు. కేశవతో కలిసి బస్సు ఎక్కుతూంటే అప్రయత్నంగా కళ్ళమ్మట నీళ్లు కారాయి. ఇన్నిరోజులూ పుట్టి పెరిగిన వూరు. అలవాటు అయిన పరిసరాలు వదలి యీ బస్సులో నూతనజీవితాన్ని వెతుక్కుంటూ వెళ్తూంటే ఈశ్వరయ్యకు తనలో తనకే ఆశ్చర్యం కలిగే ఆలోచన వచ్చింది. జీవితం ఆఖరి మలుపులో కూడా తనలో యింకేదో కావాలనే తపన గుండెల అట్టడుగు పొరల్లో చాలా లోతుగా జ్వలిస్తోనే వుందన్నమాట? ఇది సుఖప్రదమైన జీవితం కాదు. కాని ఈ అసంతృప్త జీవితంలోంచి వెళ్ళేసాహసం చేయలేని పిరికితనం, తనని చేతకానివాడ్ని చేసేబలవంతంగా, యీ నిరాసక్త జీవనానికి బందీచేసేయి. ఇప్పుడు, కేశవలోని యువరక్తం శ్రోత్రియం సంకెళ్లు త్రెంపుకుపోవాలనే వురకలు వేస్తోంది. నలభయి ఏళ్లల్లో శ్రోత్రియకుటుంబాల యువకుల ఆలోచనల్లో చాలా మార్పులు వచ్చేయి. నలభయి ఏళ్ళక్రితం వున్నా లేకున్నా కలిగున్నా కలో, అంబలో త్రాగి శ్రోత్రియం కాపాడుకోవటమే గౌరవంగా ఘరానాగా వుండేది. ఇప్పుడు ఆచారాలు, కులం, గోత్రం పాటించకపోయిన జెట్‌స్పీడులో అంచెలంచెలుగా నాలుగు డబ్బులు పోగుచేసుకుని ఆ డబ్బుతో సోషల్‌స్టేటస్‌ని యీజీగా కొనుక్కోవచ్చును. సంఘంలో ఒకప్పుడు నీతి నియమం మంచితనం పాటించేవాళ్ళనే గౌరవించేవాళ్లు. ఇప్పుడు మేడలూ, కారులూ, పార్టీలూ వీటిని బట్టి మనిషి సామర్థ్యాన్ని కొలుస్తున్నారు దేనికయితే జనం విలువనిస్తారో వాటి

పొందాలనుకోవటం మానవస్వభావ కదా! అప్పటి గౌరవం పొందటంకోస ం, ఈశ్వరయ్య భార్య పోయినా, హ్మ ణత్వాన్ని వదలకుండా, మొత్తం వివిత కాలంలో అత్యంత విలువైనదైన యువ ప్రాయం, మడులతో, దడులతో ఛాం ంతో వెళ్ళమార్చేసాడు. ఇప్పటి గౌరవం సం, కేశవ డబ్బు సంపాదనకోసం అర్రులు ాస్తు న్నాడు. ెండూ సరయిన మార్గాలే! ఎవరి జీవితకాలానికి తగ్గ మార్గం వాళ్లు న్ను కుంటారు. యీ మార్గం తప్పు అని ర్దేశిం చటం చాలా తప్పు! ఏదో ఒకమార్గం ంబడి నడవటం ప్రారంభించితే యీ తర కాక పోయినా వచ్చే తరమన్నా ఇంతకన్న మెరు గయిన జీవితం జీవించటానికి అ కాశం ఇచ్చినట్లు అవుతుంది. ముళ్లు గుచ్చు ంటా యవి, కాళ్లు నెప్పులుపెడతాయని న టమే మానివేస్తే కూర్చున్న చోటే కూ ంటే జీవితానికి ప్రగతి యెక్కడ వు ుంది? కేశవ మంచిపని చేస్తున్నాడు అనుక ్నాడు. తాను చేయలేని సాహసం కేశవ చేస ్నాడు. తన ఎండిన జీవితం అతని కొక నుభవ పాఠం అయిందన్న మాట! అను న్నాడు కూడా. జాకబ్ అతనిచెల్లెలు, మా్ కూడా వచ్చేయటం చూసి, ప్రక్కకు పిలిచి డిగేడు ఆశ్చర్యంగా.

"వాళ్ళెందుకు కేశవా" అన్నా ఈశ్వ రయ్య.

"టీ కొట్టులో వుంటారు. బాయి మార్తా నీళ్ళు అవీ తెచ్చి పెడ హావుం టుంది. మన కొట్టులో జాకబ్ కూ భాగ స్వామ్యం కలుస్తున్నాడు. మార్తా ా పెరి గిందంటే మన హోటల్ పెరిగేస రిసె ప్షనిస్ట్‌గా తయారు చేయొచ్చును. డపిల్ల కళ్లముందు తిరుగుతూంటే "టీ మ్మకం జోరుగా జరుగుతుంది."

"మరి వాళ్ళ తిండీ తిప్పలూ?" న్నాడు శంకగా.

"వాళ్లవంటవాళ్లు వండుకుంటారు రెండం కణాల పాక వేసాము. ముందు చి వసారా దింపాము. వసారాలో బల్లలు వేసి టీ తయారు చేస్తాము. వెనక రెండు ల్లో ఒక దాంట్లో మనం వేరొకదాంట్లో వాళ్ళూ వుంటారు. వాళ్ల గత్తర ఏమీ చేసుకోరులే!" అన్నాడు కేశవ.

ఈశ్వరయ్య మారు మాట్లాడలేదు. ఎన్నెన్నో మార్పులుకోరి తాను ఈ మార్పుకి ఒప్పుకున్నాడు. ఒకప్పుడు కేశవకు తను యజమానిగా వుంటూ అతను చేయవలసిన పనిని తాను నిర్దేశించాడు. ఈ వృద్ధాప్యంలో కోరి తనకి ఆసరాగా వుంటానంటూన్న అత నిని, అతని భవిష్యత్తుకి అతను ప్రయత్నం చేసుకోకుండా అడుగడుగునా అడ్డు తగలడం ఏమిటి! అనుకున్నాడు ఈశ్వరయ్య. మార్తా కేశవని చాటుగా పిలిచి.

"మీ ముసలయ్య ఏంటి గొణుగు తున్నాడు?" అంది.

"ఏం లేదు. మీరు కూడా మా టీ కొట్టులో భాగస్థులని ఆయనకు తెలీదు. నేను చెప్పాను." అన్నాడు. మార్తాకు పదహారే ళ్లుంటాయి. నల్లగా వున్న సన్నగా పీలగా వున్నా వున్న రెండు జతల బట్టలూ, శుభ్రంగా ఉతుక్కుని కట్టుకుంటూ ఎప్పుడూ శుభ్రంగా కనబడుతుంది. జాకబ్‌కి తల్లిలేదు. తండ్రి మిలటరీలోకి వెళ్లిపోయేడనేది తల్లి మరియం, ఎప్పుడూ తండ్రి వచ్చినట్లు కాని ఉత్తరాలు వ్రాసినట్లు కాని గుర్తు లేదు. జాకబ్ ఆరో తరగతి చదువుతూ చదువుతూ మానివేసాడు. పున్నయ్య చాలా మటుకు జాకబ్ అవసరాలన్నీ తీర్చేవాడు. జాలి మనసు అనుకునేవాడు జాకబ్. పున్నయ్య ఇంటిలో పనిపాటలన్నీ చేసేవారు. దానికి ప్రతిఫలంగా వాళ్ళకి తిండి చౌకబారుగుడ్డలూ ముట్టేవి.

రాజకీయంగా దానిని శ్రమదోపిడీ అన వచ్చునేమో. ఇప్పుడు ఇంక వకళ్లు శ్రమ చేయడం, ఆ శ్రమ పెట్టుబడిగా యజమాని ధనవంతు డవటం, అన్న మాట లేదు. ఈశ్వ రయ్య కుటుంబం పెద్దగా ఇల్లు కనిపెట్టుకుని ఉంటాడు. ముగ్గురూ శ్రమించుతారు. కష్టా ర్జితం పంచుకుంటారు. ఇది ముగ్గురికీ నచ్చింది. ప్రస్తుతానికి ఈ ఆలోచనమీదే వాళ్లు ప్రయాణించుతున్నారు. "మార్తా" మన స్సులో అనుకుంటూంటుంది.

ఈ బాపనయ్య నన్ను పెళ్లాడతాడా! నాలుగు డబ్బులు వెనక వేసుకుని ఇల్లూ, వాకిలీ ఏర్పరచుకున్నాడంటే మళ్లీ ఆళ్ల కుళ ్ళోళ్లే ఆడిమీదికి పిల్లని స్తమంటూ ఎగ బడ్తారు! కొంచెం రాబడి పెరగ్గానే ఆడ్ని మెడ వొంచాలి. డబ్బుదేముంది! ఎల్లాగయిన సంపాదించొచ్చు. నమ్మకమయిన తోడు దొరకటం కష్టం. అన్నయ్య ఆసరాతో మెల్లిగా ఈ మనిషిని సొంతం చేసుకుంటే ఆపయిన ఇంక జీవనం సాఫీగా వెళ్లమారుద్ది. కట్టుకున్నాక ఒకసారయినా జాలి అయినా వేస్తుంది కదా? చిరు తిళ్లు ఎన్ని తిన్నా భోజనం సాటివచ్చుద్దా?" అనుకుంటె నవ్వు కూడా వచ్చింది మార్తాకు.

"గాపోళ్లు అయితే ఎన్ని సోకులు. ఎన్ని దిమాకులు? మొగాడికి, డబ్బు యిచ్చే సుఖం ఇంకేంటి వుంటుంది! డబ్బుంటే అన్ని సుఖాలు కొనుక్కుని అనుభవించుకోవచ్చు." ఇది మార్తా అభిప్రాయం. ముందు ముందు ఎల్లా జరిగినా, ఈశ్వరయ్యకు ఈ మార్పుతో ఆగిపోయిన గుండె తిరిగి కొట్టుకుంటూన్నట్లు గానే ఉంది. ఏదో చైతన్యంగా ఉత్సాహంగానే వుంది. రెక్కలు విప్పి ఆకాశంలో ఎగిరే పక్షిలా వుంది అతని మనసు. "కేశవా నా మనస్సుకి సంకెళ్లు తెగగొట్టావురా నాయనా! నా బందీ జీవితం విముక్తం అయింది రా తండ్రి!" అని పదే పదే మనసులో అను కుంటూ కళ్లు మూసుకుని బస్సులో సీటుకి జారబడ్డాడు. గతుకుల్లో ఎత్తి కుదేస్తూ బస్సు హుషారుగా స్పీడ్‌గా ప్రయాణించసాగింది. ఆ నలుగురికీ ఆ ప్రయాణం చైతన్యవంతంగా ప్రకాశవంతంగానే వుంది. □

